క్లుప్తంగా

గణిత ప్రతిభ పరీక్ష పోటీలు



సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని నర్సంపేట, నెక్కొండ, సంగెం, చెన్నారావుపేట, దుగ్గొండి, రాయపర్తి, ఖానాపురం, తదితర మండలాల్లో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో గణిత ప్రతిభ పరీక్ష పోటీలు సోమవారం నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఫోరం ప్రతినిధులు, ఉపాధ్యాయులు బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఫోరం నర్సంపేట శాఖ గౌరవ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, మండల అధ్యక్షులు పాత శ్యాంప్రసాద్, రవీంద్రనాథ్, సత్యమూర్తి, గోపు ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంఈఓలు రత్నమాల, రాము, సరళ, తదితరులు మాట్లాడారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్షీరాభిషేకం



రాయపర్తి : వరి ధాన్యం విక్రయించిన రైతులకు బ్యాంకు ఖాతాలో బోనస్ డబ్బు పడడంతో మండలంలోని తిర్మలాయపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటాలకు రైతులు, స్థానికులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. గ్రామానికి చెందిన కౌలు రైతు కసరబోయిన రాజుకు లక్ష రూపాయల బోనస్ జమ అయింది. ఈ క్రమంలో క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లంద మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాశం నరోత్తంరెడ్డి, నాయకులు మచ్చ కుమారస్వామి, గజవెల్లి రామశేఖర్, పారుపల్లి మధుసూదన్‌రెడ్డి, శీల ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ ప్రారంభం

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆరోగ్య కేంద్రంలో యోగా శిక్షణ తరగతులను స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ బాబు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామస్తులు శిక్షణను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయుష్ విభాగం ఆర్‌డీడీ ప్రమీలాదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మైదం రాజు, మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య, యోగా శిక్షకులు బోయిన మహేశ్, సంగ మేఘన, హెచ్‌ఎంలు అరుణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీలకు ఎంపిక



సంగెం : ఈనెల 5 నుంచి 8 వరకు జరగనున్న ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ పోటీలకు మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బోగోజు దేవిక ఎంపికైంది. హనుమకొండలోని ఎల్‌బీ కళాశాలలో బీకాం రెండో సంవత్సరం చదువుతున్న దేవిక కాకతీయ యూనివర్సిటీ జట్టు తరఫున పోటీలో పాల్గొననుంది. దేవికను గ్రామస్తులు సోమవారం సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొంపెల్లి దిలీప్‌రావు, చిదురాల రాజు, కత్తి రమేశ్, రుషగాని రమేశ్, కేర్ల బుచ్చయ్య, బోగోజు శ్రవణ్, ఐలేశం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సాయం

గీసుకొండ : గీసుకొండ గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మి నృసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మినారాయణ–గీత దంపతులు సోమవారం రూ.లక్ష 116 సాయంగా అందజేశారు. ఆయన అందించిన డబ్బుతో గుట్టపైన ఆలయం వద్ద శాశ్వత రేకుల షెడ్ నిర్మించనున్నట్లు ఆలయ జాతర కమిటీ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శ్రీ బసవేశ్వర శివాలయ కమిటీ చైర్మన్ చాడ సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు రామా కుమారస్వామి, యాదగిరి, లక్ష్మన్, ముల్క ప్రసాద్, వాజ్‌పేయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హైస్కూల్‌లో మాక్ ఎలక్షన్

చెన్నారావుపేట : మండలంలోని జల్లీ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం మాక్ గ్రామ పంచాయతీ ఎలక్షన్ నిర్వహించారు. ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, ఎంఈఓ రత్నమాల మాక్ ఎన్నికలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటింగ్‌పై అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అర్హులందరూ ఎన్నికల్లో ఓటు వేయడాన్ని బాధ్యతగా భావించాలని, ఆ దిశగా విద్యార్థి దశలోనే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఓటింగ్ ప్రక్రియను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లూరి జగన్‌మోహన్, వెంకటేశ్వర్‌రావు, నాగేంద్రచారి, సరిత, అశోక్, అనిత, శైలజ, పద్మ, భిక్షపతి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

వేలాడుతున్న విద్యుత్ తీగలు

- ఆందోళనలో రైతులు, ప్రజలు
- సమస్య పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

నల్లబెల్లి : మండల కేంద్ర శివారు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ స్తంభాలకు సపోర్ట్ పోల్స్ లేకపోవడంతో అవి ఒక పక్కకు ఒరిగి ఎప్పుడు పడిపోతాయో తెలియని దుస్థితి నెలకొంది. డీసీసీ బ్యాంక్ సమీపంలో విద్యుత్ తీగలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక రైతులు వాపోయారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండడంతో గాలి వీచినప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడడం పరిపాటిగా మారింది. విద్యుత్ తీగలకు సమీపంలోనే తుమ్మ చెట్లు ఉండడంతో అప్పుడప్పుడు షాక్ వస్తోందని రైతులు తెలిపారు. సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు చెప్పారు. ఇకనైనా అధికారులు సత్వరమే స్పందించి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



వేలాడుతున్న విద్యుత్ తీగలను చూపిస్తున్న రైతు

తీగలను సరిచేయండి



విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. తీగల వెంట తుమ్మచెట్లు ఉండడంతో అటువైపు మేతకు వెళ్లతున్న గొర్రెలు మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉంది. వెంటనే విద్యుత్ తీగలను సరిచేయాలి.

– మంద రాజయ్య, రైతు, నల్లబెల్లి

చర్యలు తీసుకుంటాం



నల్లబెల్లి శివారులోని డీసీసీ బ్యాంక్ సమీపంలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న విషయాన్ని గుర్తించాం. మిడిల్ పోల్ ఏర్పాటు చేసి వైర్లను త్వరలో సరిచేస్తాం. రైతులకు ప్రమాదం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

– హరిబాబు, ఏఈ, నల్లబెల్లి

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



రుద్రగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ పాలాయి శ్రీనివాస్

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్

నల్లబెల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర, బోనస్ లభిస్తాయని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని రుద్రగూడెంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ –టీసెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం సునీతతో కలిసి చైర్మన్ శ్రీనివాస్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించొద్దని, కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లో బ్యాంకు ఖాతాలో డబ్బు జమ చేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నాయకులు అజ్మీర తిరుపతి, మామిండ్ల రాజిరెడ్డి, కృష్ణ, బేతి భరత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట : వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. అండర్–12 బాలుర కటాస్ విభాగంలో బి.గణేష్, ఎం.కార్తీక్ గోల్డ్ మెడల్ సాధించగా డి.చరణ్, డి.సాయితేజ, ఎన్.తేజ, పి.హర్షిత్‌రావు, కె.వరుణ్‌తేజ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులతోపాటు కోచ్ షేక్ జానీని మదర్స్‌ల్యాండ్ స్కూల్ చైర్మన్ పి.రమేష్, ప్రిన్సిపాల్ పి.నవిత, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

అయ్యప్ప ఆలయంలో దివ్య పడిపూజ



పుష్పాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, ఆలయ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో దివ్య పడిపూజ, పుష్పాభిషేకం సోమవారం ఘనంగా నిర్వహించారు. దాతలు మాలే సుజాత కనయ్య, రవి సరిత, రాజేష్ సునీత, సంతోష్, లక్ష్మి, నరేష్, రమేష్ సుమలత దాతలుగా వ్యవహరించారు. అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పైస సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, చకిలం కృష్ణమూర్తి, పాలకుర్తి శ్రీనివాస్, అనంతుల రామనారాయణ, శ్రీనివాస్, ఆకుల ప్రభాకర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత



దుగ్గొండి : పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా జిల్లా అసంక్రమిక వ్యాధుల నివారణ (ఎన్‌సీడీ) అధికారి రవీంద్రనాయక్ అభివర్ణించారు. జాతీయ వాయు కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు సోమవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతిఒక్కరూ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, డాక్టర్ విజయ్, పృథ్వీరాజ్, దుర్గారాణి, సీహెచ్‌ఓ సలోమి, హెచ్‌ఈఓ సాంబయ్య, పీహెచ్‌ఎన్ మనోజ పాల్గొన్నారు.

వేడుకగా కోటి హరిద్ర గౌరమ్మలకు పూజ



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

నర్సంపేట : పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో వాసవి మహిళా విభాగ్ అధ్యక్షురాలు శింగిరికొండ రజని, కార్యదర్శి చందా స్రవంతి, కోశాధికారి ఇమ్మడి పద్మ ఆధ్వర్యంలో సోమవారం కోటి హరిద్ర గౌరమ్మలకు పూజలను వేద పండితులు వేడుకగా నిర్వహించారు. కమిటీ మండల అధ్యక్షుడు శింగిరికొండ మాధవశంకర్ గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా అర్చకులు దేవతా ఆహ్వానం, కలశస్థాపన, మాలార్పణ, అమ్మవారికి కోటి గౌరమ్మలతో పూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటి గౌరమ్మలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పబ్బా రమేష్, తోట బాలభాస్కర్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, సుమన్, అంచూరి కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, గర్రెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, మాదారపు చంద్రశేఖర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

గీసుకొండ : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు హన్మకొండ ట్రై సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పట్టాభి మాట్లాడారు. జ్యోత్స్నప్రభ ఆమె తల్లి ఆత్మాబాయి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సురేశ్ బాబు, ప్రతినిధులు నర్సింహారెడ్డి, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చైతన్యమే లక్ష్యం

- వికాస తరంగిణి అధ్యక్షుడు రాధాకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

దుగ్గొండి : ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యమే లక్ష్యంగా భజన మండళ్లను ఒకే వేదిక మీదకు తీసుకొస్తున్నట్లు వికాస తరంగిణి వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షుడు రాధాకృష్ణ తెలిపారు. మండలంలోని నాచినపల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన వివిధ గ్రామాల భజన మండళ్ల సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోని భజన మండళ్లను ఒకే వేదికపైకి తీసుకురావడమే ధ్యేయంగా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిన్నజీయర్ స్వామి శిష్యుడు దేశికన్‌చార్యులు మాట్లాడారు. ఆధ్యాత్మికత, భజన, గానం, తదితరాలను భవిష్యత్ తరాలకు అందించడానికి సంకీర్తన మండలి కృషి చేస్తుందని చెప్పారు. గిర్నిబావి, పొనకల్, నాచినపల్లి, శివాజినగర్, తదితర గ్రామాలకు చెందిన బృందాలు భజన గీతాలను ఆలపించి అలరించాయి. కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, కార్యదర్శి రాజేందర్, ప్రజ్ఞా టీచర్ తనూజ, అర్చకుడు రమేశ్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలుడి మృతి



తరుణ్ తేజ్ (ఫైల్)

చెన్నారావుపేట : చికిత్స పొందుతున్న బాలుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై రాజేశ్‌రెడ్డి కథనం ప్రకారం.. రామన్నకుంట తండాకు చెందిన గుగులోతు భాస్కర్ కుమారుడు తరుణ్ తేజ్ (6) ద్విచక్ర వాహనంపై వస్తుండగా టాటా ఏసీ వాహనం ఢీకొట్టింది. ఇద్దరూ గాయాలపాలవగా ఆస్పత్రిలో చేర్చారు. తరుణ్ తేజ్ పరిస్థితి విషమించి మృతి చెందగా భాస్కర్ చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టిజన్ కార్మికుడు..

నర్సంపేట రూరల్/సంగెం: మండలంలోని పల్లారుగూడకు చెందిన ఆర్టిజన్ కార్మికుడు గుగులోతు కృష్ణ (36) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కృష్ణ నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు 132 కేవీ సబ్‌స్టేషన్‌లో ఆర్టిజన్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. నవంబర్ 21న సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో తీవ్రగాయాలయ్యాయి. అతడు హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

'తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి'

నర్సంపేట : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని డీబీఆర్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మడి బాబు డిమాండ్ చేశారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం ఆయన ఆధ్వర్యంలోని బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బాబు మాట్లాడారు. రైతులు సుమారు నెల రోజులుగా మార్కెట్‌లో ధాన్యం ఆరబోస్తుండగా కొనుగోలు చేయకుండా తాత్సారం చేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం, అధికారులు సకాలంలో ధాన్యం కొనకపోవడం వల్లే వర్షానికి ధాన్యం తడిసిందని తెలిపారు. కార్యక్రమంలో డీబీఆర్‌పీ జిల్లా కమిటీ సభ్యుడు రాపర్తి జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



రాయపర్తి : మండలంలోని జగన్నాథపల్లి కొత్త తండా ఎంపీపీఎస్ విద్యార్థులకు ఆ స్కూల్ ఉపాధ్యాయురాలు రెహానా కూతురు షాజియా ఉన్నత విద్య అభ్యసించేందుకు త్వరలో విదేశాలకు వెళ్లనున్న నేపథ్యంలో సోమవారం బ్యాగులు, నోట్‌బుక్కులు, పెన్నులు, తదితర మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం పాక పద్మావతి, ఉపాధ్యాయులు షాజియాను అభినందించారు. సేవా భావాన్ని అలవర్చుకోవడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ

చెన్నారావుపేట : అవగాహన కలిగి ఉండడమే ఎయిడ్స్ నివారణకు మార్గమని గుడ్‌షెఫర్డ్ స్కూల్ హెచ్‌ఎం జోసెఫ్ డేవిడ్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పాపయ్యపేటలో సోమవారం ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం డేవిడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేరుగు ప్రభ, శ్రావణ్, గట్ల రవీందర్, పెండ్యాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

సంగెం : భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సాగర్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడుగా రాజు, అధ్యక్షుడుగా కోదాటి సమ్మయ్య, కార్యదర్శిగా లక్క నరేశ్, కోశాధికారిగా సంపత్, ఉపాధ్యక్షులుగా వేణు, సలీమ్, రాజు, సహాయ కార్యదర్శులుగా సదానందం, రమేశ్, పార్థసారథి ఎన్నికైనట్లు తెలిపారు.

'సీఎం కప్'ను విజయవంతం చేయాలి

- నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న సీఐ రమణ

నర్సంపేట రూరల్ : సీఎం కప్–2024 పోటీలను విజయవంతం చేయాలని నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి సీఐ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 7 నుండి 8 వరకు గ్రామ, 9 నుంచి 11 వరకు మండల స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం చైర్మన్‌గా, పంచాయతీ కార్యదర్శిగా కన్వీనర్, ఎంపీడీఓ కన్వీనర్‌గా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ రామ్మోహన్, ఎంఈఓ కొర్ర సారయ్య, పాషా, పీఈటీలు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, చందూలాల్, తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం పోటీలు

పర్వతగిరి : సీఎం కప్ పోటీలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్ కోరారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా తదితర విభాగాల్లో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ హారతి, ఏఎస్సై రవీందర్‌రెడ్డి, పీడీలు అనిల్‌కుమార్, సురేశ్, సారయ్య, స్కూల్ డైరెక్టర్ జావెద్, కరస్పాండెంట్ జహంగీర్, అకడమిక్ ఇన్‌చార్జ్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, తదితరులు అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఎస్‌ఎం ప్రేమ్‌శంకర్, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఇతర ఏఎన్‌ఓలు పాల్గొన్నారు.

5లోగా జాబితాలు ఇవ్వండి

దుగ్గొండి : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ అరుంధతి మాట్లాడారు. ఈనెల 5లోగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలు అందజేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఉమారాణి, ఎంపీఓ శ్రీధర్ గౌడ్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు

సంగెం : సీఎం కప్ పోటీల నిర్వహణకు ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేకాధికారి వేదవతి తెలిపారు. చైర్మన్‌గా డీఎల్‌పీఓ, మండల ప్రత్యేకాధికారి, సభ్యులుగా ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ రాము, ఎస్సై నరేశ్, పీఈటీ శ్రీధర్, సీనియర్ క్రీడాకారుడు సదిరం కుమారస్వామి వ్యవహరిస్తారని తెలిపారు.

ఉత్తమ ఎన్‌సీసీ ఏఎన్‌ఓగా ప్రశాంత్‌కుమార్



ప్రశంసాపత్రం అందజేస్తున్న రామ్ మధురై

నర్సంపేట : పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ 10(టి) బెటాలియన్ అసోసియేట్ ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్ ఉత్తమ ఎన్‌సీసీ ఏఎన్‌ఓగా ఎంపికైనట్లు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామ్ మధురై తెలిపారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 10(టి) బెటాలియన్‌లో ప్రతిభ కనబర్చిన ప్రశాంత్‌కుమార్‌ను హన్మకొండలోని ఎన్‌సీసీ కార్యాలయంలో అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజ్‌డమ్ స్కూల్ డైరెక్టర్ జావెద్ మాట్లాడారు. ఎన్‌సీసీ డేను పురస్కరించుకుని ఎన్‌సీసీ ట్రూప్‌ను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ప్రశాంత్‌కుమార్‌కు ఉత్తమ ఏఎన్‌ఓగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రశాంత్‌కుమార్‌ను ఎంఈఓ

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేయొద్దు

- తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఏడీఏ దామోదర్



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ, తహసీల్దార్

ఖానాపురం : ధాన్యం కొనుగోలులో నిర్వాహకులు నిర్లక్ష్యం చేయొద్దని వ్యవసాయ శాఖ ఏడీఏ దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. మండలంలోని రాగంపేట, అశోక్‌నగర్, పెద్దమ్మగడ్డ, బుధరావుపేట, తదితర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సోమవారం వారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. తేమ శాతం 17 ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని, తక్కువగా ఉన్నా ధాన్యాన్ని సైతం ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని చెప్పారు. రైతులకు నష్టం కలుగకుండా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ బోగ శ్రీనివాస్, ఏఈఓ అంకుషా వలీ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

వర్ధన్నపేట : మండలంలోని ఐనవోలు మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి ఈనెల 3 నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీలత తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు సిద్ధు, తులసీరామ్, అభినవ్, హేంత్, కార్తీక్, రాకేశ్‌తోపాటు పీఈటీ సదీప్‌ను పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. అండర్–14, 17, 19 సంవత్సరాల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ప్రతిభ చాటారని చెప్పారు.

పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యం

రాయపర్తి : పల్లెల అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రాధాన్యమిస్తున్నట్లు తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గణేష్‌కుంటతండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా ఎమ్మెల్యే చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మూనావత్ శ్రీను, నాయకులు పెండ్లి మహేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మూనావత్ రవి, బొమ్మెర కల్యాణ్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి'

నల్లబెల్లి : సుదీర్ఘ పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం డిమాండ్ చేశారు. మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడారు. హమాలీ కార్మికుల కూలి పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్ కన్నాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు, నాయకులు ఐలయ్య, వనయ్య, సాగర్, రవి, తదితరులు పాల్గొన్నారు.